# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ | సంపుటి : 2 | సంచిక : 169 | మంగళవారం | 23 - 07 - 2024 | పేజిలు : 08 | వెల : 5


## ఢిల్లీలో బిజీబిజీగా సిఎం రేవంత్

### కాంగ్రెస్ నేతలు ఖర్గే, ప్రియాంకలతో భేటీ

### రాష్ట్ర రాజకీయాలపై చర్చ





న్యూఢిల్లీ,జూలై22తెలంగాణ ముచ్చట్లు : సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజిబిజిగా గడుపుతున్నారు. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని కలిశారు. ఆ తరవాత కాంగరెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోనూ సమావేశం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపదాస్ మున్షీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రియాంక, ఖర్గేలతతో సమావేశం అయ్యారు. నామినేటెడ్ పదవులు, కేబినెట్ విస్తరణ, వరంగల్ సభ గురించి నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటికానున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ అంశాలను వివరించడంతోపాటు.. రైతు రుణమాఫీ, రాష్ట్ర బడ్జెట్ సెషన్ లో ఉండబోయే కీలక అంశాలను వివరించే చాన్స్ ఉంది. అలాగే ఈ నెలాఖరులో వరంగల్ లో రైతు కృతజ్ఞత సభను నిర్వహించే అంశాలను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నట్లు ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినం దున.. ఢిల్లీ పర్యటనలో రాహుల్‌ను కలిసి

2లో

## దేశ ఆర్థిక వృద్ధి

# 6.5 నుంచి 7 శాతం

- 2026 నాటికి ధరల సూచిని 4.1 శాతానికి తగ్గించే లక్ష్యం
- కల్తీ, అనారోగ్యకరమైన ఆహారమే వ్యాధులకు కారణం
- అంచనా వేసిన ఆర్థిక సర్వే..పార్లమెంట్‌కు సమర్పణ

న్యూఢిల్లీ,జూలై22 : కేంద్ర బడ్జెట్ 2024..ప్రవేశపెట్టే ముందు.. ఆర్థిక సర్వేను పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టారు. తేదీ లోక్ సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చాలా కీలకమైన అంశాలు ఉన్నాయి. దేశ ఆర్థిక వృద్ధి 6.5 నుంచి 7 శాతంగా ఉంటుందని అంచనా. మార్కెట్ అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయని.. అందుకు తగ్గట్టుగా రిస్క్ ఎక్కువగా ఉంటుందని.. అయినా వృద్ధి రేటును కొనసాగుతుందని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణం.. ధరల సూచి 4.5 శాతంగా ఉంటుందని.. 2026 నాటికి ధరల సూచిని 4.1 శాతానికి తగ్గించటమే లక్ష్యంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. దేశంలోని ప్రజలు 54 శాతం వ్యాధులు, రోగాలకు కల్తీ, అనారోగ్యకరమైన ఆహారమే కారణం అని.. ఈ విషయంలో మార్పు అవసరం అని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. సమతుల్యమైన ఆహారం, నాణ్యమైన ఆహారం వైపు మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్థిక సర్వే చెబుతోంది. చైనా నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారీగా పెరిగినట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. దీని వల్ల దేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతులు పెంచటానికి ఈ పెట్టుబడులు ఎంతో ఉపయోగపడతాయని స్పష్టం చేసింది ఆర్థిక సర్వే. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్..ప్రభావం ఉద్యోగులు, కార్మికుల ఉపాధిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. పప్పు ధాన్యాల లోటు




కొనసాగటం వల్ల.. దిగుమతులు తప్పవు అనేది స్పష్టం చేసింది ఆర్థిక సర్వే. దేశంలోని బ్యాంకింగ్, ఆర్థిక రంగాలు అద్భుతమైన పనితీరు చూపించటంతో.. ఆర్థిక ఒడుదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు ఆర్థిక సర్వే స్పష్టం చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాలు, దేశంలోని క్లిష్టమైన ఆర్థిక రంగాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే స్థానిక ఉత్పత్తులు, వినియోగం ద్వారానే అడ్డుకట్ట వేయొచ్చని అభిప్రాయపడింది ఆర్థిక సర్వే. దీంతో పాటు గణాంక అనుబంధాన్ని కూడా సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం

2లో



## అధికారుల నిర్లక్ష్యమే కారణం

### పెద్దవాగు దుర్ఘటనపై మంత్రి పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం,జూలై22తెలంగాణ ముచ్చట్లు : అధికారుల నిర్లక్ష్యంతోనే పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ప్రాజెక్టును పరిశీలించి మాట్లాడారు. సరైన సమయానికి గేట్లు ఎత్తి ఉంటే ఇంతటి ప్రమాదం జరిగేది కాదన్నారు. పైనుంచి వచ్చే వరదని అంచనా వేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహించారని పేర్కొన్నారు. నష్టానికి బాధ్యులైన అధికారులకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు ఇచ్చాం. విచారణలో తేలితే వారు శిక్షార్హులు అవుతారు. నష్టం జరిగిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది. 400 ఎకరాలు ఇసుక మేటతో పూడుకుపోయింది. ఈ ఇసుక తీసేందుకు కొంత నగదు సాయం చేస్తున్నాం. పత్తి, వరి పోయిన వారికి విత్తనాలు ఉచితంగా ఇస్తున్నాం. కొట్టుకుపోయిన గొర్రెలకు ప్రభుత్వం రూ.3 వేలు పరిహారం అందిస్తాం. ఆవులు, గేదెలకు ఒక్కో దానికి రూ.20 వేలు ఇస్తాం. సోమవారం ఉదయం ముఖ్యమంత్రితో మాట్లాడి తక్షణ మరమ్మతులకు రూ.8 కోట్లు మంజూరు చేశాం. వరద వల్ల నీట మునిగి ఇళ్లు నష్టపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లను ప్రత్యేకంగా మంజూరు చేయిస్తాం. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా రైతు రుణమాఫీ చేశాం. లక్ష రూపాయల లోపు ఉన్న ప్రతి ఒక్కరికీ రుణమాఫీ జరిగిందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

### పొంగులేటికి మంత్రిగా

## కొనసాగే హక్కు లేదు

### రాఘవ కంపెనీ కుంభకోణంపై ఏలేటి ఆరోపణలు



హైదరాబాద్,జూలై22తెలంగాణ ముచ్చట్లు : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కంపెనీపై భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపణలు చేశారు. యూరో ఎగ్జిన్ బ్యాంక్ కుంభకోణంలో రాఘవ కంపెనీ భాగస్వామి అని అన్నారు. పొంగులేటికి మంత్రిగా కొనసాగే అర్హత లేదని విమర్శించారు. ఆర్బీఐ మార్గదర్శకాలను ఉల్లంఘించి మోసానికి పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలోని బ్యాంకుల జాబితాలో యూరో ఎగ్జిన్ బ్యాంకు

2లో

### నూతన న్యాయ

## చట్టాలపై మీ వైఖరేంటి

### ప్రభుత్వానికి బిఆర్ఎస్ నేత కెటిఆర్ లేఖ

హైదరాబాద్,జూలై22తెలంగాణ ముచ్చట్లు : దేశంలో అమలులోకి వచ్చిన నూతన న్యాయ చట్టాలపైన రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి వెల్లడించాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. వివిధ వర్గాల నుంచి కొత్త న్యాయ చట్టాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చట్టాలలో ఉన్న పలు నిబంధనలు, సెక్షన్లు ప్రజల ప్రాథమిక హక్కులకు



విఘాతం కలిగించేలా, వ్యక్తి స్వేచ్ఛను హరించేలా ఉన్నాయి. నూతన చట్టాల్లో పేర్కొన్న అనేక సెక్షన్ల వల్ల రాష్ట్రంలో పోలీస్ రాజ్యాన్ని తీసుకువచ్చే ప్రమాదం ఉన్నదని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్నాటక ముఖ్యమంత్రులు ఈ చట్టాల అమలును వ్యతిరేకిస్తు న్నారు. నూతన చట్టాలపైన

2లో



## స్మిత వ్యాఖ్యలపై దుమారం

- వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- దివ్యాంగులను అవమానించారని ఆగ్రహం

హైదరాబాద్,జూలై22తెలంగాణ ముచ్చట్లు :సివిల్స్‌లో దివ్యాంగుల కోటా అవసరమా అంటూ సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేగుతోంది. స్మిత వ్యాఖ్యలను పలువురు తీవ్రంగా తప్పుబడుతున్నారు. తాజాగా... ప్రముఖ మోటివేటర్, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకురాలు బాలలత స్పందిస్తూ స్మితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగవైకల్యం ఉన్నవారి గురించి మాట్లాడటానికి స్మిత

2లో

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక




# సంపాదకీయం

## బడ్జెట్ సామాన్యులకు చిక్కేనా ?

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఓట్ ఆన్ అకౌంట్ తరవాత ఎన్నికలు..ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత పూర్తిస్థాయి బడ్జెట సమావేశాలు మొదలయ్యాయి. ప్రజలు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న అనేక అంశాలకు, సమస్యలకు పార్లమెంట్ జవాబుదారీ కావాలి. ప్రజలకు తాము అండగా ఉన్నామన్న సంకేతం వెళ్లాలి. అప్పుడే ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. ఇకపోతే దేశానికి దశాదిశానిర్దేశం చేసేలా బడ్జెట్ పద్దులు ఉండాలి. బడ్జెట్ అనగానే దేశ అభివృద్ధి ముఖచిత్రం కనిపించాలి. అంకెలా గారడీ కాకుండా దేశాన్ని నిలబెట్టేలా, ఆపన్నులను ఆదుకునేలా, భవిష్యత్ దర్శనం చూపేలా ఉండాలి. కానీ ఏటా మొక్కుబడి బడ్జెట్ ప్రసగాలు సాగుతున్నాయి. గత పదేళ్లలో ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న వారికి ఏ రకంగానూ బడ్జెట్‌లో ఏరడింపు కలగలేదు. ఈ క్రమంలో మంగళవారం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌పై దేశ ప్రజల్లో సహజంగానే ఆసక్తి కలుగుతోంది. గత పదేళ్లకు భిన్నంగా బడ్జెట్ ఉంటుందా అన్న ఆసక్తి, ఉత్కంఠ కూడా కలుగుతోంది. తొలిసారి సంకీర్ణంలోకి అడుగుపెట్టిన మోడీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న తొలి బడ్జెట్ కావడంతో విపక్షాలతో సహా, అన్ని తరగతుల ప్రజలు కూడా గతంలో ఎప్పుడూ లేనంతగా ఆసక్తి కనబరు స్తున్నారు. దీంతో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టే బడ్జెట్‌పై సర్వత్రా చర్చ సాగుతోంది. ఇకపోతే దేశ ప్రజలంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏడోసారి కేంద్రబడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సిద్ధమయ్యారు. అంతకుముందు పార్లమెంటులో ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనున్నారు. నిర్మలా సీతారామన్ పేరిట వరుసగా ఏడు బడ్జెట్‌లు సమర్పించిన రికార్డు నమోదు కానుంది. ఇప్పటి వరకు ఈ రికార్డు మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు నిర్మలా సీతారామన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవస్థలోని వేర్వేరు వాటాదారులతో చాలాసార్లు చర్చలు జరిపింది. విద్య, ఆరోగ్య రంగం, క్యాపిటల్ మార్కెట్, ఉపాధి, నైపుణ్యాలతో పాటు రంగాలకు చెందిన అధికారులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. పలువురు ఆర్థికవేత్తలతోనూ ఆర్థిక మంత్రి సమావేశమయ్యారు. బడ్జెట్‌లో ద్రవ్యలోటు తగ్గింపుపై దృష్టి సారించాలని ఆర్థికవేత్తలు కేంద్రానికి సూచించారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని రైతు సంఘాలు ఆర్థిక మంత్రిని కోరాయి. ఇకపోతే ఈసారి కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు ప్రాధాన్యత దక్కాలని ఈ రెండు రాష్ట్రాలు కోరుకుంటున్నాయి. రెండు రాష్ట్రాల సిఎంలు పలుమార్లు కేంద్రమంత్రులను కలిసి ఇప్పటికే వివిధ అంశాలపై వినతులు సమరపించారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ.. ఏపీ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు, ప్రాజెక్టులు కేటాయించాలని కేంద్రాన్ని కోరుతోంది. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రధాని మోదీ సహా కేంద్ర పెద్దలను కలిసి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోనూ ఈసారి బీజేపీ ఎక్కువ సీట్లు గెలుచు కోవడంతో.. రాష్ట్రానికి గతానికంటే ఎక్కువ లబ్ధి చేకూరేలా నిర్ణయాలు ఉండొచ్చనే చర్చ జరుగుతోంది. గతంలో లాగానే బడ్జెట్ 2024 కూడా పేపర్‌లెస్ ఫార్మాట్‌లో ఉండనుంది. బడ్జెట్ పత్రాలు హిందీ, ఇంగ్లీష్ మాత్రమే అందుబాటులో ఉంటాయి. కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన అన్ని పత్రాలు 'యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్'లో అందుబాటులో ఉంటాయి. దీంతో పార్లమెంట్ సభ్యులు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బడ్జెట్ పత్రాలు అందుతాయి. బడ్జెట్ సమర్పించిన కొద్దిసేపటికే అన్ని పత్రాలు ఈ యాప్‌లో అందుబాటులోకి రానున్నాయి. ఈ సారి బడ్జెట్ లో కేంద్రం ప్రజాకర్షక విధానాలవైపే మొగ్గుచూప బోతున్నట్లు తెలిసింది. ఆదాయపన్నుల్లో ఉపశమనం, కిసాన్ సమ్మాన్ నిధి, ఇళ్ల నిర్మాణాలకు ఊతమిచ్చే విధంగా నిర్ణయాలు ఉండబోతున్నట్లు తెలిసింది. మరోవైపు ఆదివారం అఖిలపక్ష స మావేశం జరిగింది. ఇందులో సంఘటిత ప్రతిపక్షాలు పలు కీలక విషయాలను ప్రభుత్వం ముందుంచాయి. విపక్షం బలంగా ఉండడం వంటి కారాణాల వల్ల పార్లమెంట్ సమావేశాల్లో ఇక దాటవేత ధోరణి కుదరదు. ప్రత్యేకించి నీట్ వివాదం, పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజ్ వంటి విషయాలపై సభలలో చర్చకు అవకాశం ఇవ్వాల్సిందే అని ప్రతిపక్షాలు అఖిలపక్షంలో పట్టుపట్టాయి. అనుకున్నట్లుగానే తొలిరోజే అంటే సోమవారమే దీనిపై విపక్ష నేత రాహుల్ ప్రస్తావించారు. చర్చకు పట్టుబట్టారు. అలాగే అనేకమైన ప్రజల అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. బడ్జెట్‌తో పాటు, ప్రజా సమస్యలపై సహేతుకమైన సమాధానం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉండాల్సిందే. గతంలో లాగా వాయిదాలు వేయడం,దాటవేయడం, ఎంపిలను సస్పెండ్ చేయడం లాంటి చర్యలు కదరవని గుర్తించాలి. ఇక ప్రభుత్వానికి కూడా సభా నిర్వహణలో అందరి మద్దతు అవసరం. అన్ని అంశాలపై చర్చకు తాము సిద్ధం అని అఖిలపక్షంలో కేంద్రమంత్రులు వెల్లడించారు. అయితే ఏదైనా కూడా సభా నిబంధనలకు అనుగుణంగా ఉంటుందని తెలిపారు. వీటిని అంతా పాటించాల్సిందేనని ప్రతిపక్ష నేతలకు కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభ అందరిదీ, సమిష్టి సహకార వైఖరితోనే నిర్ణీత రీతిలో సభలు నిర్వహించేందుకు వీలుంటుందని స్పష్టం చేశారు.

## తాడి చేసే మేలెంతో ...తెలుసుకో మిత్రమా...!



ప్రకృతి మానవుడికి జీవనాధరం ... ప్రకృతి లేనిదే ఈ భూమి పై జీవం లేదు ..అటువంటి ప్రకృతి మానవుడికి ప్రసాదించిన అద్భుత వరం 'తాడి చెట్టు 'తాడి చెట్టులోని అనువనువు మనిషికి ఉపయోగపడుతూనే ఉంటుంది.ఇల్లు కట్టడానికి వాసాల కోసం తాడిచెట్టు ధూలాలను ఉపయోగిస్తారు పైకప్పు కోసం తాటి ఆకులు ఉపయోగిస్తారు తాటి కల్లు చెట్టు నుండి తీసిన తర్వాత ఆలస్యంగా సేవిస్తే అది మద్యంగా మారి ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది.. కాని, అదే తాటికల్లు చెట్టు నుండి తీసిన అతి కొద్ది సమయం లో మితంగా సేవిస్తే అది దివ్య ఔషదం గా మారుతుంది... తాటి కల్లు లో విటమిన్లు, ఖనిజ లవణాలు అధికంగా ఉంటాయి.. అవి ఆరోగ్యానికి చాల మంచిది డయేరియా, టైపాయిడ్ వంటి వ్యాదులకు యాంటీబయోటిక్ గా పని చేస్తుంది జీర్ణ సమస్యలకు వ్యతిరేకంగా పని చేస్తుంది క్యాన్సర్ ను ఎదుర్కునే లక్షణాలు కూడా ఈ తాటి కల్లు కలిగి ఉన్నాయి చిన్న పిల్లల నుండి పెద్ద వారి వరకు ప్రతి ఒక్కరు ఇష్టపడేలా తినడానికి తాటి తేగలు ఇస్తుంది బుర్ర గుంజు ఇస్తుంది తియ్యని ముంజు ని ఇస్తుంది తాటి రొట్టెలను ఇస్తుంది ఆరోగ్యానికి హాని కలిగించని బెల్లం ఇస్తుంది తాటి ఇచ్చే ప్రతి ఆహారం లోను ఆరోగ్య లక్షణాలు సంపూర్ణంగా ఉంటాయి తాటి నార పలుపులకి ఉపయోగ పడుతుంది పశువుల కళ్ళకి బంధాలు వెయ్యడానికి ఉపయోగ పడుతుంది వివిద దేశాల్లో తాటి పీచును ౹ ష్ ను తయారు చెయ్యడానికి ఉపయోగిస్తారు తాటి ఆకులతో గొడుగులు, విసనకర్రలు, టోపీలు, బుట్టలు, చాపలు వంటివి అల్లే వారికి జీవనోపాధిగా మారుతుంది పూర్వ కాలం లో తాటి ఆకులను ఉపయోగించి తాళపత్ర గ్రంధాలు తయారుచేసేవారు ఆ తాళపత్ర గ్రంధాల్లో వాళ్ళు కనుగొన్న జ్ఞానాన్ని పొందుపరిచేవారు ఈ విదంగా తాడి చెట్టు లోని ప్రతి అణువు మానవుడికి ఉపయోగపడుతుంది కాని కొంతమంది తాడి చెట్టు వల్ల పెద్దగా ఉపయోగాలు ఉండవని, రోడ్ కి అడ్డంగా ఉన్నాయి అని తాడి చెట్లను నరికేస్తున్నారు ... తాడి చెట్లు పెంచే వారు తక్కువ అవుతున్నారు... ప్రకృతి ఇచ్చిన ఇంత మంచి వారాన్ని కాపాడుకోకపోతే అదే ప్రకృతి మనిషి పై విరుచుకు పడుతుంది చెట్లని కాపాడుకుందాం... తర్వాత తరాలకి జీవనాధారాన్ని మిగులుద్దాం.

రచన: కొప్పర్తి స్వీటీ సెలీనా

## సేవా చేయడం.. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవదం భగవత్ సేవ

### – ముంపు బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ

**భీమవరం,తెలంగాణ ముచ్చట్లు :** సేవా చేయడం ఆపదలో ఉన్నవారిని ఆదుకోవదం భగవత్ సేవతో సమానమని ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెన్నమల చంద్రశేఖర్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం మెంటే వారి తోటలోని ముంపు బాధితులకు 250 మందికి దాతలు రవీంద్రా కమర్షియల్స్ కార్పొరేషన్ వేగేశ్న రంగరాజు దాతృత్వంతో ఆహార పొట్లాలను అందించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గత రెండు రోజులుగా దాతల సహకారంతో బాధితులకు ఆహార భోజనాలను అందిస్తున్నామని, మరో రెండు రోజులపాటు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎద్దు ఏసుపాదం, లయన్స్ క్లబ్ పట్టణ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, తోట సురేష్, రాంబాబు, వీఆర్వో అడవి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన న్యాయ చట్టాలపై మీ వైఖరేంటి

విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో వీటిపైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతోపాటు, ఇక్కడి కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.ప్రజా ఉద్యమాలకు దశాబ్దాలుగా కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న తెలంగాణ గడ్డపైన నిరంకుశ, నియంతృత్వ నూతన క్రిమినల్ చట్టాలను ఇక్కడ యధాతథంగా అమలు చేయడమే రాష్ట్ర సర్కారు లక్ష్యమా? లేక తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా సవరణలు తీసుకొస్తారా అనే విషయాన్ని ఈ అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టం చేయాలి. ఇప్పటికైనా రేవంత్ సర్కారు వెంటనే తన నిర్ణయాన్ని ప్రకటించాలి. నూతన చట్టాల్లో ఉన్న నియంతృత్వ పూరిత సెక్షన్లను సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి వెంటనే లేఖ రాయాలి. దీంతో పాటు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రం తరఫున ఒక తీర్మానాన్ని కేంద్రానికి పంపించాలి. లేకుంటే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నిరంకుశ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా పరిగణిస్తారని గుర్తుంచుకోవాలి అని కేటీఆర్ సూచించారు.

## స్మిత వ్యాఖ్యలపై దుమారం

సబర్వాల్‌కు ఉన్న అర్హత ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జ్యుడిషియరీ, పార్లమెంటరీ వ్యవస్థలు తీసుకునే నిర్ణయాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసలు ఫీల్డ్‌లో పరిగెత్తుతూ స్మిత సబర్వాల్ ఎంతకాలం పనిచేశారని నిలదీశారు. వివక్షకు గురవుతున్న వికలాంగులను స్మిత సబర్వాల్ మాటలు మరింత కుంగదీశాయన్నారు. సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి మొదట అపాయింట్‌మెంట్ వికలాంగురాలికి ఇచ్చారని గుర్తు చేశారు. స్మిత తన మాటలు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారా? లేక ప్రభుత్వం తరపున మాట్లాడుతున్నారా అనేది తెల్చాలన్నారు. కోడ్ ఆఫ్ కండెక్ట్, సివిల్ సర్వేంట్ క్రమశిక్షణ రాహిత్యం కింద స్మిత సబర్వాల్‌పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగవైకల్యం ఉన్న జై పాల్ రెడ్డి ఉత్తమ పార్లమెంటరీ సాధించారని తెలిపారు. స్మిత సబర్వాల్‌పైన చర్యలు తీసుకోవాలి అని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు. 'ఇప్పటికైనా సివిల్స్ పరీక్ష రాస్తాను.. నాకన్నా ఎక్కువ మార్కులు సాధించమని స్మిత సబర్వాల్' సవాల్ విసిరారు. స్టీఫెన్ హాకింగ్, సుదా చంద్రన్ వంటి మేధావులు అంగవైకల్యం జయించారన్నారు. కేసీఆర్ హయాంలో పదేళ్ల పాటు సీఎంవోలో పనిచేసి కనీసం అడ్మినిస్ట్రేషన్‌పైన అవగాహన లేకుండా మాట్లాడటం బాధాకారమన్నారు. అంగవైకల్యంతో పద్మశ్రీ, పద్మ భూషన్ అవార్డులు తీసుకున్నవారు ఉన్నారన్నారు. 24 గంటల్లో స్మిత సభర్వాల్ తన మాటలు వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. రేపటిలోగా ప్రభుత్వం ఈ అంశంపైన స్పందించకపోతే టాంక్ బండ్‌పైన నిరసన తెలియజేస్తామని బాలలత స్పష్టం చేశారు. 'ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసు ఉద్యోగాలకు ఎక్కువగా క్షేత్ర స్థాయిలో పని చేయాల్సి ఉంటుంది.. ప్రజల కష్టాలను నేరుగా వినాల్సి ఉంటుంది.. ఇందుకు శారీరక దృఢత్వం, అవసరం.. కొన్నిసార్లు కఠిన సమయాల్లో పని చేయాల్సి ఉంటుంది.. వైకల్యం ఉన్న వారిని గౌరవిస్తున్నాను... కానీ వైకల్యం ఉన్న ÷లైట్‌ను విమానయాన సంస్థలు నియమించుకుంటాయా? వైకల్యం ఉన్న సర్జన్ సేవలను మీరు విశ్వసిస్తారా?' అంటూ ఐఏఎస్ అధికారిని స్మితసబర్వాల్ ట్వీట్ చేశారు. అయితే దివ్యాంగులపై స్మిత వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### - మానవత్వం చాటిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన పట్నం పెంటన్న అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి మృతుని కుటుంబానికి మానవత్వంతో 5000/- రూపాయల ఆర్థిక సహాయం కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. పెంటన్న మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించి, వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ బాలచంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్, దయ్యాల శేఖర్, సీనియర్ నాయకులు డిఎస్ మహేష్, గుండెల ఆంజనేయులు, దయ్యాల రమేష్, పట్నం సత్యన్న, వివేక్, రామచంద్రయ్య, మహేష్ రెడ్డి, నాగభూషణ్, కొండన్న, సుధాకర్, బండి చంద్రన్న, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద పెరిగిన గోదావరి

### కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక

భద్రాచలం,జూలై22 **తెలంగాణ ముచ్చట్లు:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరికి వరద నీరు పోటెత్తుతోంది. దీంతో భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. సాయంత్రం 7 గంటల సమయానికి గోదావరి నీటి మట్టం 49.04 అడుగులకు చేరింది. నీటి మట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు. మరోవైపు ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గోదావరి నీటిమట్టం 13.3 అడుగులకు చేరింది. రెండో ప్రమాద హెచ్చరికకు వరద చేరువవుతోంది.

## పొంగులేటికి మంత్రిగా కొనసాగే హక్కు లేదు

లేదని, ఆ బ్యాంకు గ్యారంటీలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కుంభకోణంలోని గుత్తేదారుల పేర్లు త్వరలోనే బయటపెడతానన్నారు.చట్టాలను దుర్వినియోగం చేసి లబ్ది పొందిన గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలోని భారీ గుత్తేదారులు ఈ కుంభకోణంలో భాగస్వాములయ్యారు. బ్యాంక్ గ్యారంటీలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరాలి. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను లేవనెత్తుతాం. రూ. 6వేల కోట్లు ఎవరెవరికి ఇచ్చారో ప్రజలముందు పెట్టాలని ఏలేటి డిమాండ్ చేశారు.

## దేశ ఆర్థిక వృద్ధి 6.5 నుంచి 7 శాతం

ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనమిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనమిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. అంతర్జాతీయ భౌగోళిక పరిణామాలు, వాటి ప్రభావం ఆర్‌బీఐ ద్రవ్య విధాన నిర్ణయాలను ప్రభావితం చేయొచ్చు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కార్పొరేట్, బ్యాంకింగ్ బ్యాలెన్స్ షీట్స్ బలంగా ఉన్నాయి. ప్రైవేటు పెట్టుబడుల వృద్ధికి ఇది దోహదం చేస్తుంది.

## ఢిల్లీలో బిజీబిజీగా సిఎం రేవంత్

ఆహ్వానించనున్నట్లు తెలిసింది. అగ్రనేతలతో భేటీకి ముందు పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తో రేవంత్ భేటీ కానున్నారు. ఈ సమావేశంలో పీసీసీ కొత్త చీఫ్ నియామకం, కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులపై చర్చించనున్నారు. ఢిల్లీ పర్యటనలో పొలిటికల్ అంశాలతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సీఎం ఫోకస్ చేయనున్నారు. ఇందులో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో ఆయన భేటీ కానున్నట్లు సీఎంవో వర్గాల ద్వారా తెలిసింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



## రైతులకు ఆంక్షలులేని రుణమాఫీ చేసి,చిత్తశుద్ధి చాటుకోవాలి

### -మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు మైస ఉపేందర్

హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు: రైతులకు ఆంక్షలులేని రుణమాఫీ చేసి,చిత్తశుద్ధి చాటుకోవాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు మైస ఉపేందర్ అన్నారు.సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా, హన్మకొండలోఎం.హెచ్.పి.యస్. ముఖ్యనాయకుల సమావేశం జిల్లా కేంద్రంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆ సంస్థ వ్యవస్థాపకులు మైస ఉపేందర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుల చేసిన రైతుల రుణమాఫీ ని ఆంక్షలు లేకుండా చిన్న,సన్న కారు రైతులందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.దేశానికి రైతే వెన్నుముక,రైతే రాజు,అనే నానుడి ప్రభుత్వ నినాదాన్ని నిజం చేయాలంటే, రైతులకు ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని,వ్యవసాయ శాఖ మంత్రివర్యులను ఈ సందర్భంగా కోరారు.పావు ఎకరం, అర ఎకరం,ఎకరం, రెండు ఏకాల కంటే తక్కువ ఉండే యస్.సి., యస్.టీ.,బి.సి., మైనార్టీ రైతులకు ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం.హెచ్.పి.యస్. రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవింద్ అశోక్ యూత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల మైపాల్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలలో బాల కవి సమ్మేళనం

తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్:మండల కేంద్రానికి సమీపంలో సాగరం క్రాస్ దగ్గర లోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల మరియు కళాశాల నందు సోమవారం దాశరధి కృష్ణమాచార్యుల జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు విభాగ అధ్యక్షులు ఉపాధ్యాయులు డాక్టర్ మహేందర్ ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయులు భూక్య నరేష్ ,నాగలక్ష్మిల సహకారంతో బాల కవి సమ్మేళనం నిర్వహించారు.ఈ సంధర్భంగా మహాకవి దాశరధి కృష్ణమాచార్యులను స్మరిస్తూ పాటలు, కవితలు, పద్యాలు, పాడి వినిపించారు. ఈ పోటీల్లో పాల్గొని విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ డి శ్రీకాంత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...దాశరధి కృష్ణమాచార్యులు తెలంగాణ గర్వించదగ్గ మహాకవి అని ,ఆయన జయంతి సందర్భంగా పాఠశాలలో బాల కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషదాయకమని తెలియజేశారు . ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ జానీ నాయక్, కిరణ్ కుమార్ ,గణేష్ కందగట్ల తో పాటు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## తుంగభద్ర డ్యాంకు పోటెత్తిన వరద

### మూడు గేట్లు ఎత్తి కిందికి నీటి విడుదల

జోగులాంబ గద్వాల, జూలై22తెలంగాణ ముచ్చట్లు : కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు 3 గేట్లను అధికారులు ఎత్తేశారు. ఎగువ నుంచి భారీగా వరద పరవళ్లు తొక్కుతుండటంతో ముందస్తుగా సోమవారం సాయంత్రం 3 గేట్లు ఎత్తి వరద నీటిని తుంగభద్ర నదిలోకి విడుదల చేస్తున్నారు. తుంగభద్ర డ్యాంకు 1,01,993 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోంది. అవుట్ ఫ్లో 7,744 క్యూసెక్కులు నమోదైంది. ప్రస్తుతం డ్యాంలో 87.056 టీఎంసీల నీరు నిల్వ ఉండగా.. 1628.09 అడుగుల మేర నీటి మట్టం ఉన్నట్లు టీబీ డ్యాం అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1628.09 అడుగులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. భారీ వరద నేపథ్యంలో ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో ఉండే ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ప్రాజెక్టు దిగువన ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర డ్యాం గేట్లు తెరవడంతో.. కృష్ణా నదిలోకి వరద పోటెత్తింది. దిగువన ఉన్న శ్రీశైలంకు కృష్ణమ్మ పరుగులు పెడుతోంది.

# నీట్ పేపర్ లీకేజీపై లోక్‌సభలో దుమారం


### - పరీక్షల వ్యవహారం మొత్తం ఒక 'ఫ్రాడ్'గా మారింది
### - పరీక్షా విధానంలో చాలా తీవ్రమైన సమస్య ఉంది
### - అధికార పక్షాన్ని దులిపేసిన విపక్షనేత రాహుల్
### - విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన మంత్రి ధర్మేంద్రప్రధాన్

న్యూఢిల్లీ,జూలై22 తెలంగాణ ముచ్చట్లు : పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం రోజే 'నీట్' పేపర్ లీక్ అంశంపై అధికార పక్షాన్ని విపక్షాలు నిలదీశాయి. పేపర్ లీక్ అనేది తీవ్రమైన సమస్య అని, దీనికి విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాలని విపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పశ్నాపత్రాల లీకేజీ వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, దేశంలో పరీక్షల వ్యవహారం మొత్తం ఒక 'ఫ్రాడ్'గా మారిందన్నారు. డబ్బున్నోళ్లు విద్యావ్యవస్థను కొనేస్తున్నారని లక్షలాది మంది ప్రజలు నమ్ముతున్నారని, విపక్షాల అభిప్రాయం కూడా ఇదేనని స్పష్టం చేశారు. దీనికి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానమిస్తూ, ప్రభుత్వానికి ఎలాంటి దాపరికారాలు లేవని అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో 'నీట్' పరీక్షా పత్రం లీకేజీ అంశాన్ని రాహుల్ లేవనెత్తుతూ, పేపర్ లీక్‌పై మంత్రి తనను తప్ప అందరినీ నిందించారని అన్నారు. 'నీట్' విషయంలోనే కాకుండా మన పరీక్షా విధానంలో చాలా తీవ్రమైన సమస్య ఉందని యావద్దేశానికి స్పష్టంగా అర్థమైందని, అయితే మంత్రి మాత్రం తనను తాను మినహాయించుకుని అందరినీ నిందించారని అన్నారు. అసలిక్కడ ఏమి జరుగుతోందో దాని మౌలిక సూత్రాలను కూడా ఆయన అర్థం చేసుకున్నట్టు తనకు అనిపించడం లేదన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేష్ యాదవ్ కేంద్రంపై విమర్శలు గుప్పిస్తూ, ప్రశ్నాపత్రాల లీకేజీలో ప్రభుత్వం రికార్డు సృష్టించిందని అన్నారు. కొన్ని సెంటర్లలో 2000 మందికి పైగా పాసయ్యారని, విద్యాశాఖ మంత్రి ఇక్కడ ఉన్నంతవరకూ విద్యార్థులకు న్యాయం జరగదని అన్నారు. నీట్ ప్రశ్నాపత్నం లీకేజీ వ్యవహారంపై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నకు ధర్మేంద్ర ప్రధాన్ సమాధానమిస్తూ, ప్రభుత్వం ఏదీ దాచిపెట్టడం లేదని, నిజానిజాలను సుప్రీంకోర్టుకు తెలియజేసిందని, ప్రస్తుతం ఈ కేసు సుప్రీంకోర్టు విచారణలో ఉందని చెప్పారు. కోర్టు ఇచ్చే ఆదేశాల గురించి మనం ఎదురుచూద్దామని చెప్పారు. ఈ ఏడాది మే 5న నీట్-యూజీ పరీక్ష జరిగినప్పుడు పాట్నాలో పేపర్ లీక్ చోటుచేసుకోవడం మినహా గత ఏడేళ్లలో ఎలాంటి పేపర్ లీకేజీలు లేవన్నారు. ప్రస్తుతం నీట్ పేపర్ లేకేజీ వ్యవహారంపై సీజేఐ నేతృత్వంలో విచారణ జరుగుతున్నందున వాస్తవాలన్నీ బయటకు వస్తాయని చెప్పారు. ఎన్‌టీఏ ఏర్పాటు చేసినప్పటి నుంచి 240కి పైగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 5 కోట్ల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 4.5 కోట్ల మంది పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత సోమవారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా దేశవ్యాప్తంగా దుమారం సృష్టిస్తోన్న నీట్ పేపర్ లీక్ అంశం చర్చకు వచ్చింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ అంశంపై మాట్లాడుతుంటే.. విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. ప్రతిపక్ష ఎంపీల నినాదాలతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. మరోవైపు.. ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు చేశారు. భారత పరీక్షా వ్యవస్థ ఒక మోసమంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ పేపర్ లీక్‌లపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తనను తప్ప అందరినీ నిందిస్తున్నారన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. 'గత ఏడేళ్ల కాలంలో పేపర్ లీక్ జరిగిన దాఖలాలు లేవు. ఎన్టీఏ ఇప్పటివరకు 240 పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం నీట్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది' అని వెల్లడించారు. ఈ ప్రభుత్వం పేపర్‌లీక్‌ల విషయంలో రికార్డు సృష్టిస్తుందని ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంతకాలం విద్యార్థులకు న్యాయం దక్కదన్నారు. ఇదిలాఉంటే.. కావడి (కన్వర్) యాత్ర మార్గంలో హోటళ్లపై యజమానుల పేర్లు రాయాలంటూ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనను విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై చర్చ జరపాలంటూ రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన నోటీసులను ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి శత్రుఘ్న సిన్హా ఎంపీగా విజయం సాధించారు. ఆయన జూన్‌లో జరిగిన పార్లమెంట్ సమావేశాల సమయంలో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఇప్పుడు సభ ప్రారంభం కాగానే ఆయన ప్రమాణం చేశారు.

## బీహార్‌కు ప్రత్యేక హోదా ఏదీ లేదు

### - జేడీయూ ఎంపీ రామ్‌ప్రీత్ మండల్ ప్రశ్న
### - అలాంటిదేమీ లేదని కేంద్రం సమాధానం

న్యూఢిల్లీ,జూలై22తెలంగాణ ముచ్చట్లు : బిహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని తాజాగా కేంద్రం వెల్లడించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో భాగమైన జనతాదళ్-యునైటెడ్ (జేడీయూ).. బిహార్‌కు ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం నుంచి స్పందన వచ్చింది. ఆర్థికవృద్ధి, పారిశ్రామికీకరణను ప్రోత్సహించేందుకు బిహార్‌తో పాటు వెనకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించే ప్రణాళిక ఏదైనా ఉందా..? అని జేడీయూ ఎంపీ రామ్‌ప్రిత్ మండల్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. దీనికి ఆ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. బిహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని పార్లమెంట్ వేదికగా వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీయే కూటమిలో జేడీయూ కీలకంగా మారింది. 12 మంది సభ్యుల బలంతో కూటమిలో మూడో అతిపెద్ద పార్టీగా ఉంది. దాంతో ఇటీవల ప్రత్యేక హోదా ప్రతిపాదనను తెర పైకి తెచ్చింది. అదే తమ పార్టీ ప్రథమ ప్రాధాన్యం అని జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఇటీవల వెల్లడించారు. దానిని ఇవ్వడంలో కేంద్రానికి ఏదైనా సమస్య ఉంటే.. తాము ప్రత్యేక ప్యాకేజీని కోరతామని తెలిపారు. ఇక కేంద్రం నుంచి వచ్చిన స్పందనపై విపక్ష పార్టీ ఆర్జేడీ విమర్శలు గుప్పించింది. 'కేంద్రంలో అధికారంలో భాగస్వామి అయిన జేడీయూ ఆ ఫలితాలను అనుభవించాలి. ప్రత్యేక హోదాపై వారి నాటకాలను కొనసాగించాలి' అని ఎద్దేవా చేసింది.






## ఘనంగా జనసేన ఇంచార్జ్ గాదె పృథ్వి జన్మదిన వేడుకలు

స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు : డివిజన్ కేంద్రంలో జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.అభిమానులు,పార్టీ శ్రేణులు అట్టహాసంగా ఏర్పాట్లు చేశారు.ఈ సందర్బంగా పృథ్వి స్థానికులకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం జనసైనికులతో కలిసి కేక్ కటింగ్ చేసి వారితో కలిసి పార్టీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒకరు మొక్కలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిగాల పవన్, మహమ్మద్ రజాక్, కాశీం, ఆకారపు మధుకర్, సాయి, బన్నీ, ప్రశాంత్, సన్నీ, ప్రమోద్,రాజేష్ తదితరులు ఉన్నారు.

## రుణమాఫీపై స్పష్టత లేని సర్కార్

### - వివరాలు ఇవ్వలేక పోతున్న అధికారులు
### - మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ రెడ్డి

సూర్యాపేట,జూలై22తెలంగాణ ముచ్చట్లు : రుణమాఫీపై స్పష్టత లేదని వివరాలు అడిగితే అధికారులు గందరగోళానికి గురవుతున్నారని బీఆర్ఎస్ సూర్యాపటే ఎమమెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని కాంగ్రెస్ నేతలు చెప్తున్నారని, కానీ అది ఒక పెద్ద జోక్‌లా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు స్వప్రయోజనాలు చూసుకోవడం తప్ప తెలంగాణ ప్రజల్ని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వ్యవసాయం, సాగునీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఎవ్వరికీ అవగాహన లేదని జగదీశ్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ వద్ద లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నా ఎందుకు ఎత్తి పోయడం లేదో చెప్పాలని మాజీ మంత్రి ప్రశ్నించారు. కాళేశ్వరం కాల్వలకు నీరు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం కొట్టుకు పోతుందని అధికార పార్టీ నేతలు దుష్ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. గత యాసంగిలాగా ఈసారి కూడా రైతులకు నీరివ్వకుండా ఎండబెడితే తీవ్ర పరిణామాలు తప్పవని జగదీశ్ రెడ్డి హెచ్చరించారు. గోదావరి ఆయకట్టుకు నీళ్లందించే అవకాశం ఉన్నా రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. గోదావరి నీళ్లు వృథాగా పోనీయకుండా తక్షణమే సాగు, తాగు నీరందించాలని డిమాండ్ చేశారు. గోదావరి నీటిని లిఫ్టింగ్ చేయకపోవడంపై ఆయన నిప్పులు చెరిగారు. హామీలు అమలు చేస్తున్నామని డబ్బా కొట్టుకుంటున్న రేవంత్ రెడ్డిని ఉచిత బస్సుల సంఖ్య తగ్గించారని మహిళలు శపిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అప్రకటిత కరెంట్ కోతల నుంచి తప్పించుకునేందుకు విద్యుత్ అధికారులపై నెపం నెట్టే చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భూ కబ్జాదారుల భరతం పట్టాలి

### సిపిఐ నేత నారాయణ డిమాండ్

అమరావతి, జూలై22తెలంగాణ ముచ్చట్లు : అన్నమయ్య జిల్లా మదనపల్లెలో సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని తగలబెట్టి భూకబ్జాదారుల్ని కాపాడే ప్రయత్నం జరిగిందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపించారు. అది షార్ట్‌సర్క్యూట్ కాదని, ఫైల్స్ తప్ప ఆఫీసు దగ్ధం కాలేదన్నారు. సీపీఐ నాయకుడు మురళి గత నాలుగైదు నెలలుగా అనేక భూకబ్జాలను వెలికితీశారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తెలిసి పర్యాటక శాఖ కార్యాలయాన్ని తగలబెట్టారని చెప్పారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, సీఎం చంద్రబాబు జోక్యం చేసుకొని భూకబ్జాదారులను బయటపెట్టాలని నారాయణ డిమాండ్ చేశారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU



# మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని సాయిబాబా గుడి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఎంపిటిసి కామూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ జే.వి నారాయణ మరియు కామూరి శ్రీనివాసరెడ్డి పాల్గొని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 10,000 మందికి పైగా భక్తులకు అన్నదానాన్ని చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కామూరి రమణారెడ్డికి భక్తులతో పాటు ఆలయ నిర్వహకులు ధన్యవాదాలు తెలిపారు.

# శిక్షా సప్త హే ప్రోగ్రామ్ నిర్వహించారు





దొనకొండ, తెలంగాణ ముచ్చట్లు : దొనకొండ లో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు శిక్షా సప్త హే అనే ప్రోగ్రామును ఏడు రోజులు పాటు జరపాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది ఇందులో భాగంగా దొనకొండ జిల్లా పరిషత్ హై స్కూల్ నందుశిక్షా సప్త హే ప్రోగ్రామ్ అనే ప్రోగ్రామును ఏడు రోజులు పాటు జరపాలని ఆదేశాలు జారీచేశారు ఇందులో భాగంగా స్కూల్ బాలబాలికలతో చిత్రలేఖనం లో పాల్గొని పలు చిత్రాలను చిత్రీకరించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా 22 -7-2024 డ్రాయింగ్ ప్రదర్శన చూపించడం జరిగినది ఇందులో భాగముగా జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తన ఉపన్యాసాన్ని విద్యార్థులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివి రామాంజనేయులు%ు% సిబ్బంది%ు% విద్యార్థినీ విద్యార్థులు అందరూ ప్రోగ్రాంలో పాల్గొని ఘనంగా విజయవంతం చేయడమైనది.



# మార్కాపురం యం పి డి ఓ తోట చందన అంగన్వాడి సెంటర్ పరిశీలన

తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం లో ని గానుగ పెంట, తుమ్మలచెరువు, తాడివారిపల్లె గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ అంగన్వాడీ సెంటర్, స్కూల్ మరియు ఇతర ప్రభుత్వ భవనాలు, ఇళ్లలో పారిశుద్ధ్య సౌకర్యాలు, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించారు. తర్లుపాడులో %శీసట% గ్రామ పరిశీలనకు ధృవీకరణ అధికారి గా యం పి డి ఓ చందన ను నియమించారు.

# వాహనాలపై స్టిక్కరింగ్ లను తొలగించిన ఎస్సై

## వాహనాలపై స్టిక్కరింగ్ జంతానయ్ అంటున్న ఎస్సై కోటయ్య



తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా పొదిలి వాహనాలపై విచిత్రమైన స్టిక్కరింగ్ నెంబర్ ప్లేట్లపై వేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు అని వాహనదారులకు హెచ్చరించిన ఎస్సై జి కోటయ్య. పొదిలి మార్కాపురం అడ్డరోడ్లో వాహనాల నెంబర్ ప్లేట్లపై విచిత్రమైన స్టిక్కరింగ్ లను తొలగించిన యస్సై కోటయ్య అనంతరం వాహనాలు తనిఖీచేసి రోడ్డు ప్రమాదాలపై విశ్వనాధపురం సెంటర్లోని ఆటోస్టాండ్ లో డ్రైవర్లకి అవగాహన కల్పించి ఆటోలో పరిమితి నుంచి ఎవరైనా ఎక్కువ మంది ప్రయాణం చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపిన ఎస్సై జి.కోటయ్య కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది.

# దొనకొండ లో ఎన్సిసి రెండవ యూనిట్ ఎంపిక



దొనకొండ, తెలంగాణ ముచ్చట్లు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో ఒంగోలు 34%ూ% బెటాలియన్ ఉన్నత అధికారులు కే సత్యనారాయణ లెఫ్ట్న కనాల్, మరియు మేజర్ సుబేదార్, పుష్పరాజ ఆదేశాల మేరకు, సంతోషి సుబేదార్ 34ఎ, ఇవి నారాయణ బెటాలియన్ ఆంధ్ర ఒంగోల్ వారి ఆధ్వర్యంలో ఎన్సిసి రెండోవ యూనిట్ ఎంపిక చేసేందుకు దొనకొండ జిల్లా పరిషత్ హై స్కూల్ కు రావడం జరిగింది సత్యనారాయణ లెఫ్ట్న కనాల్, మరియు మేజర్ సుబేదార్, పుష్పరాజ ఆదేశాల మేరకు, సంతోషి సుబేదార్ 34ఎ, ఇవి నారాయణ బెటాలియన్ ఆంధ్ర ఒంగోల్ వారి ఆధ్వర్యంలో బాల బాలికలకు ఫిజికల్ టెస్ట్ మరియు ఎత్తు బరువు పలు రకాల 100 మీటర్ల పరుగు పరీక్షలు నిర్వహించి ఎంపిక చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు 25 మందిని పలు రకాల పరీక్షలు నిర్వహించి రెండవ యూనిట్ ఎన్సిసి బ్యాచ్ ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలియజేశారు అదే క్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉన్నతాధికారులకు 50 మందిని సెలక్షన్ చేయమని అధికారులకు నివేదిక పంపించడం జరిగిందని వారు మొదటి బ్యాచ్ గా 25 మందిని ఎంపిక చేసి రెండో బ్యాచ్ గా 25 మందిని 8 మంది బాలికలను 17 మంది బాలురను ఎంపిక చేశారు. ఇటువంటి యూనిట్ ఇక్కడ ఏర్పాటు చేయటం స్కూల్ కు మరియు విద్యార్థిని విద్యార్థులకు ఖ్యాతి కలిగేదిల్లా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సుబేదార్ సంతోషి, హవల్దార్ ఈవీ నారాయణ, ప్రధానోపాధ్యాయులు వి.వి రామాంజనేయులు, పిడి నరసింహారావు పిటి శ్రీనివాసులు. సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## 9వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ -2024 పోటీల్లో పతకాలు సాధించిన సిబ్బందిని అభినందించిన

# ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్




తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా ఒంగోలు జూన్ 24 నుండి 30 వరకు అస్సాంలో జరిగిన 9వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ -2024 జాతీయస్థాయి పోటీలలో ఏపీ పోలీస్ శాఖ నుండి ప్రాతినిధ్యం వహించి జాతీయ స్థాయి జరిగిన పోటీల కోసం ఒంగోలులోని పోలీస్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ (డిటిసి) నందు అద్భుతంగా శిక్షణ పొంది తైక్వాండో, కరాటే పెంచాక్ సిలాత్ క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేసి పతకాలు సాధించారని, ఒకవైపు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూనే మరోవైపు క్రీడల పట్ల ఉన్న ఆసక్తితో నిరంతర సాధన చేస్తూ జాతీయస్థాయిలో పతకాలు సాధించడం చాలా గొప్ప విషయమని ప్రసంశించారు. రాష్ట్రం నుండి జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం రాష్ట్ర పోలీస్ శాఖకు గర్వకారణమన్నారు. అలాగే భవిష్యత్తు లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాక్షించారు



# ప్రతి ఒక ఆర్ఎస్కే రైతులకు అందుబాటులో ఉండాలి

పులివెందుల, తెలంగాణ ముచ్చట్లు : పులివెందుల పట్టణంలోని వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో శనివారం లింగాల మరియు వేముల మండలంలోని రైతు సేవ కేంద్రాలలో పని చేస్తున్నటువంటి స్టాప్ అందరికీ సహాయ వ్యవసాయ సంచాలకుల సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్ఎస్కే లో పనిచేయుచున్నటువంటి స్టాఫ్ తో కచ్చితంగా ప్రతి ఒక్క ఆర్ఎస్కే స్టాఫ్ వారి యొక్క గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. పీఎం కిసాన్ 5% ఫిజికల్ వెరిఫికేషన్ చేయవలసినటువంటి వారు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. అలాగే గ్రామాలలో పంటలకు ప్రతి ఒక్కరు వెళ్లాలని రైతులతో వారు వేసిన పంటల గురించి చర్చించి వారికి సూచనలు అందజేయాలని తెలిపారు. మట్టి నమూనా త్వరగా పూర్తిచేయాలని తెలియజేశారు. అలాగే ప్రతి పంటలో రసం పీల్చే పురుగులు నివారించుకోవడానికి ఫిరమోన్ ట్రాప్స్ మరియు బ్యాన్స్ పంటలో పెట్టించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పులివెందుల మరియు వేముల మండలాల ఏవో టెక్ ఎస్.సునీల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.




# నేటి నుంచి మొబైల్ ఆధార్ క్యాంపులు

వేముల, తెలంగాణ ముచ్చట్లు : మండల వ్యాప్తంగా మంగళవారం నుంచి ఐదు రోజులపాటుమొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించనునట్లు మండల ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నేటి నుంచి ఐదు రోజులపాటు మండల వ్యాప్తంగా ఆధార్ క్యాంప్ లు నిర్వహించనున్నట్లు ఈ ఆధార్ క్యాంపులో పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు కొత్త ఆధార్ కార్డు తీయడం, ఎవరికైనా ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ లేకపోతే ఫోన్ నెంబర్ లింక్ చేయడం, ఆధార్ కార్డు 10 సంవత్సరాలపాటు అప్డేట్ చేయని వారికి అప్డేట్ చేయడం, ఆధార్ కార్డులో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే అటువంటి వాటిని మార్పులు చేర్పులు చేయబడుతాయని కావున మండల ప్రజలు ప్రభుత్వం నిర్వహించే ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. రేపు అనగా మంగళవారం నాడు వేముల, వేల్పుల,వి. కొత్తపల్లె పంచాయతీ గ్రామాలకు సంబంధించిన ప్రజలకు వేముల గ్రామ సచివాలయం నందు, బుధవారం నాడు మీదిపెంట్ల, మబ్బుచింతలపల్లె పంచాయతీలకు చెందిన ప్రజలకు మబ్బుచింతలపల్లి సచివాలయం నందు, గురువారం నాడు నల్లచెరువు పల్లి, పెద్దజూటూరు,గొల్లల గూడూరు, చాగలేరు పంచాయతీలకు చెందిన ప్రజలకు గొల్లల గూడూరు సచివాలయం నందు ఆధార్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఆధార్ మొబైల్ క్యాంప్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు.

# కొండాలమ్మ తల్లి దర్శనానికి పోటెత్తిన భక్తులు

## వేమవరంలో వెలిసిన శ్రీ శ్రీ కొండాలమ్మ తల్లి దేవస్థానం నందు పోటెత్తిన అశేష భక్తజనవాహిని

గుడ్లవల్లేరు, తెలంగాణ ముచ్చట్లు : శాఖాంబరి దేవి గా అలంకారం తో వివిధ రకాల కూరగాయలు పళ్ళతో అలంకరించి అమ్మవారిని శాకంబరీ దేవి రూపంలో దర్శనమిచ్చిన మూలవిరాట్,గుడిలోని అమ్మవార్లని దర్శించుకొనుటకు జిల్లాలోని వివిధ గ్రామాల నుండి ఆశేషముగవచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించి పాల పొంగళ్ళు మొక్కుబడులు చెల్లించి అమ్మవారిని దర్శించారు.



# ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ స్థానిక సమస్యలు తీరట్లేదు డోన్ మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం

**తెలంగాణ ముచ్చట్లు :** సుందర్ సింగ్ కాలనీలో డ్రైనేజీ కాలువ సిసి రోడ్లు సమస్యలు పరిష్కారం కొరకై ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తిచేసుకుని ఏఐవైఎఫ్ నాయకులు. జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్. జిల్లా సహాయ కార్యదర్శి విజయ్. పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రజాక్. దివాకర్ గారి ఆధ్వర్యంలో కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ డోన్ పట్టణం సుందర్ సింగ్ కాలనీలో గత 20 ఏళ్లుగా సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు సరిగా లేవని దానివల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని డ్రైనేజీ కాలువల్లో మురికి నీరు నిల్వ ఉండడం వలన దోమలు విపరీతంగా పెరిగిపోయాయని దోమ కాటు వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారు అని ముఖ్యంగా చిన్నపిల్లలు టైఫాయిడ్ మలేరియా వంటి విష జ్వరాల బారిన పడుతున్నారు అని వారన్నారు అదేవిధంగా రోడ్లు సరిగా లేనందువలన దీవి చక్రవాహనదారులు రాత్రిపూట కిందపడే కింద పడుతున్నారని ఈ సమస్యల వల్ల అనేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని గతంలో అధికారులకు పాలకులకు మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకోవట్లేదు అని ప్రజలు వాపోతున్నారని వారన్నారు ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ అధికారులు పాలకులు స్థానిక సమస్యలను పట్టించుకోవట్లేదని ఇకనైనా ఈ సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. శివ. మనోహర్. చిన్న. తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు జిల్లాలో పనిచేయడం చాలా సంతృప్తి నిచ్చింది

## - జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు :** కర్నూలు జిల్లాలో పనిచేయడం చాలా సంతృప్తి నిచ్చింది బదిలీ పై తిరుపతికి వెళ్తున్న కర్నూలు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. సోమవారం ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం తిరుపతి మున్సిపల్ కమీషనర్ గా బదిలీ అయిన నేపథ్యంలో రిలీవ్ అయి వెళుతున్న సందర్భంగా అధికారులను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ బదిలీల్లో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ గా ఉత్తర్వులు వెలువడడం జరిగిందని అందులో భాగంగా రేపు కర్నూలు జాయింట్ కలెక్టర్ బాధ్యతల నుండి రిలీవ్ అయ్యి బుధవారం రోజున తిరుపతి నగరపాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టడం జరుగుతుందన్నారు. విభజన తర్వాత నంద్యాల జిల్లా విధులు నిర్వహించానని అయితే నంద్యాల జిల్లాతో పోలిస్తే కర్నూలు జిల్లాలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్న జిల్లాలో మళ్లీ పోస్టింగ్ రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నన్నారు. అదే విధంగా జిల్లాలో గొడవలు చాలా తక్కువగా ఉంటాయన్నారు. ఇక్కడి ప్రజలు చాలా మృధుస్వభావులు జిల్లా కొంత వెనుకంజలో ఉన్నప్పటికీ అధికారులే బాధ్యత తీసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. కర్నూలు జిల్లాలో భవిష్యత్తులో విధులు నిర్వహించే అవకాశం వస్తే తప్పనిసరిగా వినియోగించుకుంటానని తెలిపారు. ముఖ్యంగా ఆదోని సబ్ కలెక్టర్, పత్తికొండ ఆర్డీఓ, కర్నూలు ఆర్డీఓ, అందరూ తహాశీల్దార్లు సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందించారని తెలిపారు. ముఖ్యంగా ఎన్నికల్లో అందరూ మంచి సహాయ సహకారాలు అందించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంభం సర్కిల్ పరిధీ లోని కంభం, బెస్తవారిపేట, అర్ధవీడు ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి




ప్రకాశం జిల్లా కంభం మీ యొక్క మోటార్ సైకిల్/ఆటో/ కార్ ల మీద %ూ% గారు ఇచ్చినటువంటి నంబర్ ప్లేట్ తప్ప మరి ఏ ఇతర నంబర్ ప్లేట్స్ వాడకూడదు. నంబర్ ప్లేట్స్ కనపడకుండా ఎలాంటి గుర్తులు గాని, చిహ్నాలు గాని ఇతరుల తాలుకా అని రాయకూడదు. మద్యం త్రాగి వాహనాలు నడుపరాదు. మోటార్ సైకిల్ మీద ఇద్దరకు మించి ప్రయాణించకూడదు/ ట్రిపుల్ రైడింగ్ చేయరాదు. మరియు రాష్ డ్రైవింగ్ చేయరాదు. మోటార్ సైకిల్ నడుపు వారందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించవలెను వాహనా ం అన్ని నిర్ణిత పార్కింగ్ ప్రదేశాలందు నిలుపదల చేయాలి. ట్రాఫిక్ కు గాని ఇతరలుకు గాని అంతరాయం కలిగించకుడదు. వ్యాపారస్తులు తమ షాప్ ల ముందు/రోడ్ మీద పార్కింగ్ చేపించకూడదు. మరియు ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే విదంగా వాహనాలను ఉంచరాదు. మాదకద్రవ్యాలు సేవించరాదు మరియు ప్రోత్సహించారాదు. పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు గురించి సమాచారం తెలిసిన యెడల ఈ క్రింది తెలిపిన పోలీస్ అధికారుల వారికి తెలుపగలరు. సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండి ఫోన్ లలో వచ్చే లింక్ లు ఓపెన్ చేయకూడదు. మరియు %ూ% లు ఇతరులకు చెప్పకూడదు. తక్కువ డబ్బులు పెట్టి ఎక్కువ గ సంపాదించాలని ఆశ తో సైబర్ నేరస్తులు పంపించే లింక్ లను ఓపెన్ చేయరాదు. ఎవరైనా మీ వద్ద కు వచ్చి డబ్బులు కడితే ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పినచో అట్టి వాటిని నమ్మవద్దు. మరియు అట్టి వారి గురించి పోలీస్ వారికి తెలియజేయగలరు. సోషల్ మీడియా లు అయిన వాట్సప్, ఫేస్బుక్ , ఇంస్టాగ్రామ్ ట్విట్టర్ మొదలగు వాటి ద్వార ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు అయితే, అంటే ఒక వ్యక్తి ని గాని, ఒక వర్గాన్ని, ఒక పార్టిని గాని కించపరిచే విదముగా మెసేజి లు, ఫోటోలు లేదా ఒకరిని రెచ్చుగోట్టే విదమైన పోస్ట్ లు చేసినట్లు అయితే అలాంటి వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోనబడును. అలాగే వాట్సప్ గ్రూప్ లాలో ఇలాంటి పోస్ట్ లు చేసినట్లు అయితే సదరు గ్రూప్ అడ్మిన్ పై కూడా చట్ట పరమైన చర్యలు తీసుకోనబడును.

# కృష్ణానది పరివాహక ప్రాంతాలు ముంపునకు గురైతే లంక గ్రామాలలోని ప్రజలను సంరక్షించడానికి సూక్ష్మ ప్రణాళిక రూపొందించుకోవాలి



**బాపట్ల, తెలంగాణ ముచ్చట్లు :** కృష్ణానది పరివాహక ప్రాంతాలు ముంపునకు గురైతే లంక గ్రామాలలోని ప్రజలను సంరక్షించడానికి సూక్ష్మ ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతాలలోకి వరద వస్తే ముంపునకు గురయ్యే గ్రామాల సంరక్షణ చర్యలపై సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. కృష్ణ నది కరకట్ట గట్లు బలోపేతంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉండొచ్చని కలెక్టర్ తెలిపారు. బలహీనంగా ఉన్న గట్లను గుర్తించాలన్నారు. మరమ్మతు చర్యలకు యుద్ధప్రాతిపదికన అంచనాలు రూపొందించాలని జల వనరుల శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీ నుంచి నాలుగు లక్షల క్యూసెక్కుల నీరు విడుదలైతే మూడు లంక గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఆ గ్రామాలలోని ప్రజలను తరలించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మొదటి దశలో వృద్ధులు, గర్భిణులు, చిన్నారులను గుర్తించాలన్నారు. అవసరమైన వాహనాలు, బోట్లు, వనరులు సమకూర్చుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు రహదారులు, విద్యుత్ వంటి వాటికి నష్టం వాటిల్లితే తక్షణమే పునరుద్ధరించడానికి సిద్ధంగా ఉండాలన్నారు తాగునీటి పైప్ లైన్ లు లీకేజీ లేకుండా చూసుకోవాలన్నారు. గృహాల మధ్య వరద, మరుగునీరు నిల్వలేకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగంగా చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఇలాంటి సమయంలో అంటువ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన వైద్య కిట్లు, ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే పరమావధి

## - ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్




**ప్రకాశం జిల్లా,తెలంగాణ ముచ్చట్లు :** ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కారించుటకు కొరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించాలని, ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో పరిష్కారించాలన్నారు.




# రైతు సమస్యలపై ఎమ్మార్వో ఆఫీస్ ముందుధర్నా

**మంత్రాలయం, తెలంగాణ ముచ్చట్లు :** కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజవర్గం సమస్యలపై సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ మరియు మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ మరియు మండల సహాయ కార్యదర్శి ఈరన్న మంత్రాలయం తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఇప్పుడు ముందుగా నియోజకవర్గ సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కూడా చేపట్టారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ నాలుగు మండలాల 25000 వేల మంది రైతులకు ఇన్సూరెన్స్ డబ్బులు అందలేదన్నారు. ప్రతి రైతుకు నష్టపరిహారం డబ్బులు కూడా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వంకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అలాగే దేవదాయ భూములు చేసే ప్రతి రైతులకు కౌలు కార్డు కింద నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ఆర్డీఎస్ మరియు గుండ్రేవుల ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. మండల కార్యదర్శి లక్ష్మీ నాయక్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం రైతు అకౌంటుల కు జమ చేయాలన్నారు. రైతులకు పెట్టుబడి కింద 20 వేల రూపాయలు ప్రతి రైతు అకౌంట్లో జమ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. మండల సహాయ కార్యదర్శి ఈరన్న మాట్లాడుతూ కౌలు చేసే ప్రతి రైతులకు కౌలు గుర్తింపు కార్డు ఇవ్వాలన్నారు. రైతులకు 90 శాతం సబ్సిడీ కింద ప్రతి రైతుకు విత్తనాలు మరియు మందులు అందజేయాలన్నారు. ప్రతి రైతు కు రెండు లక్షలు రుణమాఫీ కూడా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుపూజోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్



**ముదినేపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** శ్రీహరిపురంలో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబ్బా మందిరం నందు అత్యంత వైభవ గా జరిగిన గురుపూజోత్సవ వేడుకల్లో భాగంగా బొర్రా సాయిరాజు కనకదుర్గమ్మ దంపతులను శాలువాతోసత్కరించి బుర్ర సాయి రాజు ఉన్నత విద్య ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది విశేష సేవలు అందించారని తెలియజేస్తూ గురువులను సన్మానించి సేవ చేసుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని కామినేని శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలియజేశారు. బిజెపి ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, ముదినేపల్లి మండల బిజెపి అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి, సోషల్ మీడియా కన్వీనర్ బిబివి నరసింహారావు యువమోర్చా అధ్యక్షుడ్ను మొవ్వ పణి, తిరువీధుల శారద, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం నాయకులు బొర్రా చలమయ్య, పరస ఏడుకొండలు, శేషు బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు వెంకయ్య, హనుమ, ఏ.ఎన్. బాబు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,భక్తులు అశేషంగా పాల్గొన్నారు.

# గురుపూజోత్సవ వేడుకలలో బి.జే.పి.పార్టీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణకి ఘన సన్మానం



**ముదినేపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** శ్రీహరిపురం గ్రామంలో శిరిడి సాయిబాబామందిరంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బాబా దర్శనం చేసుకున్న బిజెపి ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణకి ఆలయ కమిటీ మెంబెర్స్ శాలువాతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం కోటప్రోలు కృష్ణ మాట్లాడుతూ తల్లి తండ్రి కన్న జీవితంలో ఎదగడానికి సత్ ప్రవర్తన సద్బుద్ధి సన్మార్గంలలో నడవడానికి అందరూ ఒకటేనని చాటి చెప్పటానికి సాయిబాబా అవతరించారన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273

# కావూరి శ్రీధర్ ను వరించిన "వ్యాస మహర్షి" పురస్కారం



గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు:గురు పౌర్ణమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ "రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు" గా గుడివాడ పట్టణం మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న కావూరి శ్రీ ధర్ ను ఎంపిక చేసి "వ్యాస మహర్షి" పురస్కారాన్ని ది 21వ తేది నాడు కర్నూలు పట్టణంలోని టి జి వి కళాక్షేత్రము నందు అందించారు. కావూరి శ్రీధర్ పురస్కారాన్ని అతిరథ మహారథులు సమక్షంలో "హిందూ ఉపాధ్యాయ సమితి" వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు శ్రీమాన్ మహేష్ దేగల మరియు కర్నూలు వాస్తవ్యులు సాంకేతిక మరియు ఫార్మసీ విద్యాసంస్థల అధినేత ,"కె వి సుబ్బారెడ్డి" చేతుల మీదుగా శాలువా, ప్రశంసా పత్రము,మెమెంటోను అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు రాబోయే కాలంలో మరిన్ని ఉన్నతమైన అవార్డులు తీసుకోవాలని శుభాకాంక్షలు మరియు శుభాశీస్సులు తెలియజేశారు.

# జిల్లాలోని అన్ని పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు నివారించాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు :జిల్లాలోని అన్ని పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు నివారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ రూపొందించిన పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు చట్టం 2013 గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపులు నివారించేందుకు ప్రభుత్వం 2013లో చట్టం తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ హోమ్లు, పరిశ్రమలు, క్రీడా సంస్థలు హాస్పిటల్ లు,సహకార సంస్థలు, విద్యాసంస్థలు, కార్పొరేషన్లు, స్వయం ఉపాధి ప్రదేశాలు, బ్యాంకులు తదితర అన్ని పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధించే ఉద్దేశంతో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా స్థాయిలో స్థానిక కమిటీని కూడా ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. కమిటీల పనితీరును పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో 29 మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. మహిళల పట్ల లైంగిక



వేధింపులుగాని, భౌతిక రూపంలో గానీ సంభాషణ రూపంలో గానీ ఇతరత్రా వేధించినట్లయితే అటువంటి వారిపై కఠిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, ఆర్డీవో ఎం వాణి, ఐ సి డి ఎస్ పి డి సువర్ణ, డి.ఎస్.ఓ. పార్వతి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీత బాయి, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డ్వామా పీడీ జివి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్ శ్రీనివాసరావు, శివప్రసాద్, సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో 'నీట్'పై రగడ

## - నీట్ పేపర్ లీక్ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలని డిమాండ్



న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు : పార్లమెంట్ బడ్జెట్ సమా వేశాల నేపథ్యంలో తొలిరోజే నీట్ కేంద్రంగా అధికార, విప క్ష సభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి. సభ ప్రారంభం కాగానే నీట్ పేపర్ లీక్ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ప్రారంభ మైంది. విపక్షం తరుపున కేసీ వేణుగోపాల్, అఖిలేశ్ యాదవ్, రాహుల్ గాంధీలు ప్రశ్నలు సంధించగా... విపక్ష సభ్యుల ప్రశ్నలకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానం ఇచ్చారు. నీట్ పేపర్ లీక్ చాలా పెద్ద సమ స్య అని రాహుల్ గాంధీ అన్నారు. ఈ సమస్యను మూలాల నుంచి పెకిలించాల్సి ఉందని తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్ తనను తప్ప అందరినీ తప్పుపడుతున్నా రని... డబ్బునోళ్లు పేపర్లు కొని వ్యవస్థను అపహాస్యం పాలు చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. డబ్బులు ఉన్న వాళ్లు విద్యా వ్యవస్థనే కొనేస్తున్నారుని ఆరోపించారు. పేపర్ లీక్ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని విపక్షనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ విగ్రహంపై చెయ్యి వేశా ఏం చేస్తారని సవాలు విసిరిన మాజీ సైనికుడికి చుక్కలు చూపించిన దళిత సంఘాలు నిరసన గళమెత్తిన దళిత సంఘాల నేతలు

## నిందితుల అరెస్టు హామీతో హర్షం వ్యక్తం








పెడన, తెలంగాణ ముచ్చట్లు :పెడన లోని ఎస్సీ కాలనిలో కన్నుమిన్ను కానకుండ విచక్షణ రహితంగా మాజీ సైనిక కుటుంబం అంబేద్కర్ విగ్రహం పై చెయ్యి వేసి చేసిన అఘాయిత్యం రాష్ట్ర వ్యాప్తంగా దావణంలా ప్రవహించింది. పలుచోట్ల నిరసన కార్యక్రమాలు నిర్వహించారు పెడన - మచిలీపట్నం లోని దళిత నేతలు ఉద్యమించి పోరాడి కేసు నమోదు చేయించగా 24 గంటలు కావోస్తున్నా నిందితులను అదుపులోకి తీసుకోకుండా వుండటంతో తమ నిరసన తెలిపారు. దళిత సంఘాల నేతలు.ముందుగా అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.బందరు తాలూకా స్టేషన్ వద్దకు భారీ సంఖ్యలో దళిత సంఘాల కు చెందిన పలువురు కీలక నేతలు అభిమానులు తరలివచ్చి తమ డిమాండ్ ను సిఐ నాగ ప్రసాద్ కు విన్నవించారు. పై అధికారుల దృష్టిలో పెట్టి విచారణ వేగవంతం చేస్తామని హామీ యిచ్చిన సిఐ విభేదించిన దళిత సంఘాల నేతలు, అడ్వకేట్ లు అన్ని ఆధారాలు సోషల్ మీడియా వేదికగా వచ్చాయని, యింకా అదుపులోకి తీసుకోకుండా విచారణ పేరుతో ఎందుకు రోజుకు గడుపుతున్నారని తమ అసహనాన్ని వ్యక్తపరిచిన నేతలు డిఏస్పి అబ్దుల్ శుభాని రంగప్రవేశం తో కేసును వేగవంతం చేసి ముందు నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టమని ఆదేశించడంతో శాంతించిన నేతలు ఎస్పీ, డిఏస్పి లకు ధన్యవాదాలు తెలిపారు.కొసమెరుపు మాజీ సైనికుడు అయివుండి దేశానికి సేవ చేసి దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ విగ్రహ విషయంలో ప్రవర్తించిన ప్రవర్తన సైకొని పోలి వున్నదని పలువురు ఆరోపిస్తున్నారు. ఆర్మీ అధికారులు సైతం మాజీ సైనికుడిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# వాన నీరు రైతన్న కన్నీరు ప్రభుత్వం ఆదుకోవాలి





పెడన,తెలంగాణ ముచ్చట్లు : మండలం గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణాజిల్లా, పెడన మండలంలో వేలాది ఎకరాలు ముంపు బారిన పడ్డాయి. వరి నాట్లు వేశాక ప్రకృతి విలయం తాండవానికి రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. మరో మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయి అన్న వాతావరణ శాఖ వార్తతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేసేదేమీ లేక ప్రత్యామ్నాయ పద్ధతుల్లో రైతులు మోటార్ల సహాయంతో పంట చేలో ఉన్నటువంటి నీటిని తోడే ప్రయత్నం చేస్తున్నారు.

# శ్రీ మహాత్మాగాంధీ షాపింగ్ కాంప్లెక్స్ అద్దెదారులు సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కి మెమోరాండం ఇచ్చిన అద్దెదారులు



పెడన తెలంగాణ ముచ్చట్లు : శ్రీ మహాత్మాగాంధీ షాపింగ్ కాంప్లెక్స్ మీరు అద్దెకు పాట పెట్టు సమయము నందు పాటలో పాల్గొను వారు ముందుగా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ గెజిట్ కాపీను కొనుగోలు చేసి, దానిలో వున్న నిబంధనల ప్రకారం నడుచుకొనుటకు కొనువారు మాత్రమే పాటయందు పాల్గొని షాపులు అద్దెకు తీసుకొనవలయును. ఆ గెజిట్లో వున్న నిభందనలకు అనుగుణంగా మేము పాటయందు పాల్గొని షాపులు అద్దెకు పావురు పెట్టుబడి పెట్టుకొని వ్యాపారాలు కొనసాగించడం జరుగుచున్నది.

కాని కొంత మంది గెజిట్లో చేయకూడదు అని చెప్పిన (హెూటల్) వ్యాపారాలను చేయుటవే కాక పార్కింగ్ ప్రదేశాలను కూడా ఆక్రమించుకొని మా వ్యాపారాలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. దాని వల్ల మా వ్యాపారాలు కొనసాగక ఇబ్బంది పడుచున్నాము. మునిసిపాలిటీ వారికి అద్దె చెల్లించడానికి కూడా వ్యాపారాలు లేక చాలా ఇబ్బందులు పడుతూ అప్పులు చేసి కట్టవలసిన పరిస్థితి ఏర్పడుచున్నది.

# ఆదమరిస్తే అంతే సంగతులు



పెడన, తెలంగాణ ముచ్చట్లు : మండలం వడ్లమన్నాడు నుంచి చెన్నూరు మీదుగా ఆర్ అండ్ బి. రహదారి కమలాపురం దగ్గర కౌతరం కెనాల్ బ్రిడ్జి వద్ద ఉన్న అప్రోచ్ తో పాటు రెండు వైపులా గత పది రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలు కారణంగా ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా కృంగిపోయింది. అయితే నిత్యం వేలాది వాహనాలు వడ్లమన్నాడు నుంచి చెన్నూరూ సింగరాయపాలెం, కోరుకొల్లు, కైకలూరు కలిదిండి, భీమవరం వరకు వెళ్లే చేపలు, రొయ్యల లోడులతో నిత్యం భారీ వాహనాలు ఈరోడ్డు మీదుగనే ప్రయాణన్ని కొనసాగిస్తున్నారు . అయితే కమలాపురం వంతెన వద్ద రోడ్డు కుంగిపోవటంతో వాహన చోదకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కనీసం హెచ్చరిక బోర్డైన పెడతారో లేక ప్రమాధం జరిగిన తర్వాత మరమ్మత్తులు చేస్తారో అన్నది ప్రస్తుత రాజకీయ నాయకుల, అధికారులకె వదేలేస్తున్నాం.

# సినిమా న్యూస్




# కీర్తి.. అక్కడ గ్లామర్ హీటుకు ఎంత మార్పో..



సౌత్ సినీ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్ గా కీర్తి సురేష్ దూసుకుపోతున్న విషయం తెలిసిందే. తెలుగుతోపాటు తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న కీర్తి.. బాలీవుడ్ లో కూడా మంచి ఆఫర్లు అందుకుంటోందట. నేను శైలజ సినిమాతో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ.. మొదటి మూవీతోనే యూత్ లో ఓ రేంజ్ లో పాపులారిటీ సంపాదించుకుంది. నానితో నేను లోకల్ మూవీ చేసి ఊహించని రేంజ్ లో హిట్ కొట్టేసింది. ఆ తర్వాత పవన్ అజ్ఞాతవాసి మూవీలో నటించినా ఆ సినిమా మెప్పించలేకపోయింది. అదే ఏడాది మహానటిలో అద్భుతంగా నటించి నేషనల్ అవార్డు అందుకుంది. మహానటి తర్వాత బ్యూటీ కెరీర్ మారిపోయింది. రిజల్ట్ తో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తోంది. గత ఏడాది నాని దసరాతో సరైన హిట్ అందుకుంది. చిరంజీవి భోళా శంకర్ లో ఆయనకు చెల్లెలుగా నటించింది. 2024లో సైరన్ తో వచ్చిన అమ్మడు.. కల్కి సినిమాలో కూడా భాగమైంది. ఇప్పుడు కోలీవుడ్ లో మూడు చిత్రాలతో పాటు బాలీవుడ్ లో తెరి రీమేక్ చేస్తోంది. అయితే ఈ బ్యూటీ ఇండస్ట్రీలోకి వచ్చి చాలా ఏళ్లు అయినా.. గ్లామర్ లో మాత్రం ఎప్పుడు హద్దు దాటలేదు. కానీ ఈ మధ్య గ్లామర్ డోస్ పెంచింది. మెల్ల మెల్లగా పెంచుతోంది కూడా. సోషల్ మీడియాలో హీట్ పుట్టించే పిక్స్ షేర్ చేస్తోంది. తెరి రీమేక్ (బేబీ జాన్) షూటింగ్ సెట్స్ నుంచి కీర్తి పిక్స్ లీక్ అవ్వగా.. అందులో క్లీవేజ్ షోతో షాక్ చేసింది. ఇక ఆమె నటిస్తున్న రఘు తాత మూవీ ప్రమోషనల్ ఈవెంట్ రీసెంట్ గా గ్రాండ్ గా జరిగిన విషయం తెలిసిందే. ఆ వేడుకకు వచ్చిన కీర్తి డ్రెస్సింగ్ చూసి అంతా అవాక్కయ్యారు. ఫ్లోరల్ శారీ, బ్యాక్ లెస్ బ్లౌజ్ వేసుకుని వచ్చిన అమ్మడు అందరినీ ఫిదా చేసింది. స్కిన్ షోతోపాటు ఎద అందాలతో కూడా కవ్వించింది. అందుకు సంబంధించిన పిక్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. నెటిజన్లు తెగ స్పందిస్తున్నారు. అమ్మడు ఫుల్ ఛేంజ్ అయిందని అంటున్నారు. బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వగానే.. కీర్తి సురేష్ డ్రెస్సింగ్ సెన్స్ మారిపోయిందని నెటిజన్లు చెబుతున్నారు. క్లీవేజ్ షోతో అదరగొడుతోందని అంటున్నారు. కొత్తగా కనిపిస్తోందని కామెంట్స్ పెడుతున్నారు. బాలీవుడ్ డెబ్యూలో వరుణ్ సందేశ్ సరసన అదరగొట్టడం పక్కా అని జోస్యం చెబుతున్నారు. ఆ మూవీ రిలీజ్ అయ్యాక.. అమ్మడి క్రేజ్ ఇంకా పెరుగుతుందని అంటున్నారు. ఏదేమైనా డ్రెస్సింగ్ లో కాదు.. మరి అప్ కమింగ్ మూవీస్ లో అమ్మడు గ్లామరస్ కనిపిస్తుందో లేదో చూడాలి.

# అవ్నీత్ అందాల క్లీవేజ్ షో




జీ టీవీ డాన్స్ షో తో 2010 లో కెరీర్ ను ప్రారంభించిన నటి అవ్నీత్ కౌర్ పలు సినిమాలు మరియు సిరీస్ ల్లో నటించడం ద్వారా ఉత్తరాది ప్రేక్షకులకు చేరువ అయ్యింది. మర్దానీ, చంద్ర నందిని, అల్లాద్దీన్ – నామ్ తో సునా హెూగా, టికు వెడ్స్ షెరు చిత్రాల్లో నటించి మెప్పించింది. బుల్లి తెర మరియు వెండి తెరపై తనదైన ముద్ర వేసిన ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా అందాల ప్రదర్శన చేస్తున్న విషయం తెల్సిందే. నెట్టింట ఈమె ఫోటోలు మరోసారి వైరల్ అవుతున్నాయి. అందాల అవ్నీత్ కౌర్ అందాల షో కి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. క్లీవేజ్ షో తో మతి పోగొట్టే విధంగా స్టైలిష్ అందాల అవ్నీత్ కౌర్ పిక్స్ కి నెటిజన్స్ చూపు తిప్పుకోలేక పోతున్నారు. ఈ స్థాయి అందాల ఆరబోత చేస్తున్నా, ఇంతటి అందగత్తె అయినా కూడా దక్కాల్సిన స్థాయిలో గుర్తింపు దక్కలేదు పాపం అంటూ చాలా మంది ఈ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. నటిగా చేసిన సినిమాలు కొన్నే అయినా కూడా చెరగని ముద్ర ఈ అమ్మడు వేసింది అనడంలో సందేహం లేదు. నటిగా ముందు ముందు ఈ అమ్మడు చాలా సినిమాలు చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఒకటి రెండు సినిమాలకు కమిట్‌మెంట్ ఇచ్చిన ఈ అమ్మడు త్వరలో కొత్త సినిమాను షురూ చేసే అవకాశాలు ఉన్నాయి.

# పరోటా..గులాబ్ జామ్ కలిపి కుమ్మేస్తా!



సౌత్ భామలంతా మంచి ఫుడీస్. మెజార్టీ వర్గం నాన్ వెజ్ ప్రియులే కనిపిస్తారు. అందులోనూ మలయాళం నుంచ వచ్చిన భామలైతే మరింత ఫుడీస్. ముక్క లేనిదే ముద్ద దిగదు అన్న టైప్. నజ్రియా నజీమ్, నివేధా థామస్, సంయుక్తా మీనన్ సహా చాలా మంది భామలంతా ఒకే గూటి పక్షులు. వీళ్లంతా ఎప్పుడు హైదరాబాద్ వచ్చిన ఇక్కడ చికెన్, మటన్ బిర్యానీలను ఓ పట్టు పట్టాల్సిందే అంటారు.మరికొంత మంది ప్రత్యేకంగా ఓల్డ్ సిటీకి వెళ్లి మరీ నాన్ వెజ్..పాయా లాంటివి రుచి చూస్తుంటారు. తాజాగా మరో మాలీవుడ్ భామ అపర్ణ బాలమురళి ఈ ఐటమ్ లకు ఫ్యావరెంట్ అంటూ ముందుకొచ్చింది. ఈ అమ్మడు పరోటా, గులాబ్ జామూన్ ని కలిపి తింటుందిట. ముందుగా వాటిని విడివిడిగా టేస్ట్ చేసి ఆ తర్వాత రెండింటిని మిక్సింగ్ చేసి లాగించేస్తుందిట. అలాగే పొంగల్ కూడా. ఈ మూడింటిని ఒకేచోట చూస్తే అస్సలు అగలేదుట. ఇంట్లో ఉంటే ప్రతీరోజు వాటిని తింటుందిట. డైటింగ్ చేసే అలవాటు లేదంది. అయితే ఏవీ తిన్న కాస్త తక్కువగానే తీసుకుంటుంటుంది. ఎంత అవసరమే అంతే తిని వదిలేస్తుందిట. మొదట్లో సన్నగా ఉండేదాన్ని . తర్వాత లావు గా మారాను. దాంతో మీకు అమ్మ పాత్ర సూటవుతుందని చాలా మంది ముఖం మీదనే అనేవారు. ఈ అమ్మాయి హీరోయిన్ గా పనికి రాదు అన్న వాళ్లు ఉన్నారు.సోషల్ మీడియాలో ఎన్నో ట్రోల్స్ చూసాను. అవి చూసి మొదట్లో చాలా బాధపడ్డా. అనవసరం సినిమాల్లోకి వచ్చాను అనిపించింది.

# జాన్వీకపూర్ కేరింగ్ అంతా ప్రియుడిదేనా?



కల్తీ ఆహారం కారణంగా అస్వస్థకు గురై ఆసుపత్రిలో చేరిన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ డిశ్చార్జ్ అయింది.ఈ విషయాన్ని ఆమె తండ్రి బోనీ కపూర్ వెల్లడించారు. ప్రస్తుతం ఆమె సోదరి ఖుషీకపూర్– బాయ్‌ఫ్రెండ్ షిఖర్ పహారియా పర్యవేక్షణలో ఉన్నట్టు తెలిపారు. ప్రస్తుతానికి బాగా నీరసంగా ఉందని ఒక రోజు పూర్తిగా విశ్రాంతి తీసుకుంటే కోలుకుంటుందని అన్నారు. అలాగే పూర్తిగా కోలుకోవడానికి వారం రోజులు సమయం పడుతుందని తెలుస్తోంది. అంతవరకూ జాన్వీ ఇల్లు కదిలే పరిస్థితి ఉండదు. దీంతో జాన్వీ బాధ్యతలన్నింటిని ప్రియుడు శిఖర్ పహారియా ఇప్పటి నుంచే తీసుకున్నట్లు కనిపిస్తుంది. కొన్ని నెలలుగా జాన్వీ–శికర్ పహారియా ఎంత క్లోజ్ గా మూవ్ అవుతున్నారో తెలిసిందే. కలిసి పార్టీలకు వెళ్లడం, గుడులుగోపురాలు చుట్టేయడం, అంబానీ ఇంట వివాహ వేడుకకు జంటగా హాజరవ్వడం ఒకటేంటి? పహారియా ఎప్పుడు చూసినా జాన్వీ వెంటనే కనిపిస్తున్నాడు. జాన్వీ కూడా అతడికి అంతే ప్రాధాన్యత ఇస్తుంది. ఇంట్లో ఫ్యామిలీ మెంబర్ అయిపోయాడని ఎప్పుడో చెప్పేసింది. ఎమెర్జెన్సీ కాల్ లిస్ట్ లో ముందుగా అతడి నెంబర్ ఉంటుందని చెప్పింది. అప్పుడే అర్ధమైంది ఇద్దరు మధ్య లవ్ ట్రాక్ వాకింగ్ రన్నింగ్ చేస్తుంది. కాబట్టి జాన్వీ తాజా పరిస్థితుల్లో కంటికి రెప్పాలా కాపాడుకోవాల్సిన బాధ్యత పహారియాపై అంతే ఉంది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com